నిజామాబాద్ | కామారెడ్డి
వార్త




- ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్స్ ఉండవ్
- ప్రభుత్వ నిబంధనలు ఈ ట్రాక్టర్స్ కు వర్తించవా..?
- మమ్మల్ని ఎవరేం చేయలేరు..!
- రాత్రి వేళలో జోరుగా అక్రమ ఇసుక రవాణ
- ఒక్క రోజులో లక్షల్లో సంపాదన
- మూడు పువ్వులు ఆరు కాయలుగానే సంపాదన
- అడుగంటిపోతున్న భూగర్భజలాలు
- నీకు.. నాకు.. వాటా అనే ఒప్పంద రహస్యమేనా.. ?
- నిమ్మకు నీరెత్తనట్లు పలు శాఖల అధికారుల తీరు
- అక్రమ ఇసుక భూకాసురులకు అడ్డుకట్ట వేసేదెవరు..?
- పర్మిషన్ 30ట్రిపులైతే 130ట్రిప్పులు కొడుతారు
- మూడు ట్రాక్టర్స్‌కు పర్మిషన్ ఇస్తే 10 నుండి 12 ట్రాక్టర్స్‌కు అదే పర్మిషన్ లేటర్
- అడ్డగోలుగా అక్రమ ఇసుకతో లక్షలు సంపాదిస్తున్న వైనం
- రాజకీయ నాయకుల అండదండలతోనేనా..?



ప్రభాతవార్త, ఇందల్వాయి

ఇందల్వాయి మండల కేంద్రంలోని లింగపూర్, మల్లాపూర్ వాగులలో నుండి అక్రమంగా ఇసుకను రాత్రి వేళలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నారు.

**మాకెందుకు పర్మిషన్..? రాత్రిలోనే కదా మా పని..**

మాకెందుకు పర్మిషన్ మేము రాత్రి వేలల్లోనే కదా దర్జాగా అక్రమంగా ఇసుకను రవాణ చేస్తున్నాము అంటు విచ్చలవిడిగా యథేచ్ఛగా ఆగడాలు కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.



**ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్స్ ఉండవ్..**

మండలంలోని 90% ట్రాక్టర్స్‌కు నెంబర్ ప్లేట్స్ వుండవు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్స్ ఉండక పోవడంతో మండల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగినట్లైతే ట్రాక్టర్‌కి నెంబర్ ఉండదు. ట్రాక్టర్‌ను ఎలా గుర్తు పట్టాలని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నెంబర్ ప్లేట్స్ విషయంలో ట్రాక్టర్ వారికి ప్రభుత్వ నిబంధనలు పట్టవా అనీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మమ్మల్ని ఎవరేం చేయలేరు.. తగ్గేదే లేదు..**

మమ్మల్ని ఎవరేం చేయలేరని హద్దులు మీరీ తమ ఆగడాలను కొనసాగిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అన్నీ తమ కనుసన్నల్లోనే జరిగిపోతాయని ధీమాతో తమ పనులను సాఫీగా కొనసాగిస్తున్నారని మండలవాసులు గుసగుస లాడుకుంటున్నారు.

**రాత్రి వేళలో జోరుగా ఇసుక అక్రమ రవాణ..**

రాత్రి అయిందంటే ఇక పండగే.. అన్నచందంగా జోరుగా అక్రమంగా ఇసుకను రవాణ చేస్తున్నారు. రాత్రి 9గంటల నుండి తెల్లవారు జామున వరకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు.

**ఒక్క రోజులోనే లక్షల్లో సంపాదన..**

ఒక్క రోజులోనే మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక వ్యాపారంతో లక్షల్లో కొనసాగుతుందని జోరుగా చర్చ జరుగుతోంది. ధన దాహానికి దాసోహమైన పలు శాఖల అధికార యంత్రాంగం అండదండలు వున్నాయనే విమర్శలు వున్నాయి.

**'మూడు పువ్వులు ఆరుకాయలు'గా సంపాదనే లక్ష్యంగా**

మండలంలోని ట్రాక్టర్ యజ మానులు 'మూడు పువ్వులు ఆరు కాయ'లే ధనార్జనగా లక్షల్లో అక్రమంగా సంపాదిస్తున్నారు. వారి సంపాదనలో ఏమాత్రం ప్రమేయలేకుండా ఈ తతంగం జరుగుతుందంటే నమ్మక శక్యంగా లేదనుకోవచ్చు.

**అడుగంటి పోతున్న భూగర్భజలాలు..**

రోజు రోజుకు అక్రమ ఇసుక బుకాసురుల ధన దాహానికి భూగర్భ జలాలు అడుగంటి పోయే అవకాశాలు మెండుగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొనే అవ కాశాలు మెండుగా వున్నాయి.

**నీకు.. నాకు.. వాటా.. అనే సీక్రెట్ ఒప్పందాలే కారణమా..?**

మండలంలోని పలు ప్రాంతాలలో ప్రజలు అక్రమ ఇసుక రవాణ దారులపైనా పలు రకాలుగా నీకు.. నాకు.. వాటా..జరుగుతుందనే కోణంలో చర్చించుకుంటున్నట్లు వినికిడి.

**నిమ్మకు నీరెత్తనట్లు పలు శాఖల అధికారుల తీరు..!**

విచ్చల విడిగా దర్జాగా మండలంలో అక్రమంగా ఇసుకను దర్జాగా తరలిస్తున్న ట్రాక్టర్ లపైనా చర్యలు తీసుకోకపోవడం పట్ల మండల ప్రజలు అధికారుల తీరు పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



**రాజకీయ నాయకుల అండదండలతోనేనా..**

రాజకీయ నాయకుల అండదండలతోనే అక్రమ ఇసుక రవాణ జరుగుతుందేమోనని అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

**అక్రమ ఇసుక బుకాసురులకు అడ్డుకట్ట పడేనా.. ?**

ఈ తతంగానికి అడ్డుకట్ట వేసేవారే లేరని మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇలాగైతే వాగులు ఎడారిలా మారే అవకాశాలున్నాయని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా పలు శాఖల అధికారులు తేరుకొని అక్రమ ఇసుక మాఫియా బుకాసురులకు అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాల్సిందే. పర్మిషన్ 30ట్రిపులకు ఇస్తే 130ట్రిప్పులు అక్రమ ఇసుకను రవాణ చేస్తున్నారు. దొరికుందే సమయం అన్నట్లుగా దండిగా అక్రమ ఇసుక రవాణాతో దండిగా ధనార్జన చేసుకుంటున్నారు. మరో వైపు మూడు ట్రాక్టర్స్ కు పర్మిషన్ ఇస్తే 10 నుండి 12 ట్రాక్టర్స్ అదే పర్మిషన్ లేటర్ను చూపెట్టడం కొసమెరుపు. ఇప్పటి వరకు ట్రాక్టర్లను సీజ్ చేయకపోవడమే ట్రాక్టర్ యజమానులకు అండగా మారిందనవచ్చు. ఇలా పట్టుకుంటారు అలా వదిలేస్తారు.. షరామామూలే..అన్న చందంగా అక్రమ ఇసుకను నడిపిస్తున్న వారిని చుస్తే ఇటీవలే ఓ సినిమాలో తగ్గేదేలే అనే డైలాగ్‌ను తలపిస్తోంది. ఇలా పట్టుకుంటారు అలా వదిలేస్తారు ఇదే ఇందల్వాయి మండలంలో జరుగుతున్న సంఘటనలతో మండల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

## రాజిరెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు



**బాన్సువాడ డిసెంబర్ 27 ప్రభాతవార్త.**

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి మంగళవారం చేపట్టిన పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ చలో ఇందిరా పార్క్ సమర దీక్ష లో భాగంగా వర్ని పోలీసులు పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి ని అరెస్ట్ చేసినారు. ఆయన మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థలో ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని గుర్తు చేయడానికి చేపట్టిన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే సమరదీక్షకు వెళుతుంటే పోలీసులు అరెస్టు చేయడం ప్రభుత్వ చేతగానితనానికి సిగ్గుచేటు ఆ మండిపడ్డారు. పోలీసు వ్యవస్థలో జరిగిన అన్యాయం పట్ల యూత్ కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. ప్రభుత్వం పోలీసులచే ఎన్ని అరెస్టులు చేసినా భయపడేది లేదన్నారు. హైకోర్టు చివాట్లు పెట్టిన వారికి న్యాయమని చేయాలని కోరిన ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు. సుమారు 50 నుంచి 60 వేల మంది అర్హులు కాలేకపోయారు. ఈ ప్రభుత్వం వెంటనే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి,దయానంద్ ఉన్నారు.

## వరి నాట్లు షురూ



**మాక్లూర్ ప్రభాతవార్త**

మాక్లూర్ మండలంలో రబి సీజన్ మొదలైంది. గంగరమంద, డీకంపల్లి, గొట్టుముక్కుల పలు గ్రామాల్లో మంగళ వారం వరి నాట్లు జోరందు కున్నాయి. వరి నాట్లు వేసేందుకు బీహార్, పశ్చిమబెంగాల్, నల్గొండ నుండి జనాలు తండోపతండాలుగా వస్తున్నారు. ఒక్కొక్క దగ్గర ఒక్క రేటు 4500 నుంచి 5500 వరకు వేస్తారని సుమారుగా మండలం మొత్తం 24 వెయ్యిల ఎకరాల ధాన్యం వేసే సూచన ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారుల అంచనా.

## బిసి బంధు ప్రకటించాలి



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

తెలంగాణ బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేక పోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ బి.సి. సంక్షేమ సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు అబ్బగొని అశోక్ గౌడ్ అద్వ ర్యంలో మెండోర మండల కేంద్రంలో బి.సి. ల ఐఖ్యత కోరకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఇట్టి సమావేశంలో పోచంపాడ్ గ్రామ సంఘం అధ్యక్షునిగా రాకేష్, ఉపాధ్యక్షునిగా పరశురాం,మెండోర గ్రామ కమిటీ కోశాదికారిగా గాండ్ల అశోక్ నియమించటం జరిగింది. ఈ కార్యక్రమములో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అబ్బగోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే బిసి కుల గణన చేయలని డిమాండ్ చేసారు. అదేవిధంగ బిసి లకు తగిన ప్రాధన్యత ఇవ్వలని బిసిలకు చిన్న చూపు చూస్తే ఊరు కోబోమని తెలియ చేసారు.అదేవిధంగ బిసి భందు ప్రకటించాలని డిమాండ్ చేసారు. త్వరలో రాష్ట్ర అధ్యక్షులు మేక పోతుల నరేందర్ గౌడ్ అధ్వర్యంలో డిల్లి లో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తు బిసిల తోని బిసిల కుల గణన కోసం ధర్న చేస్త మని అందుకోసమ బిసి కదలి రావలని కోరారు.ఈ కార్యక్రమంలో మెండోర మండల అధ్యక్షులు దాసరి మూర్తి ,గ్రామకమిటి అద్యక్షులు , రాకేష్ యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ డా.మురళీధర్ స్వామి బిసి నాయకులు తరలి వచ్చి విజయవంతం చేసారు.

## మంత్రి ప్రశాంత్ రెడ్డి కృషితోనే గ్రామాలు అభివృద్ధి

**బాల్కొండ, ప్రభాతవార్త**

రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బాల్కొండ బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.బాల్కొండ మండలం చిట్టాపుర్ గ్రామంలో పలు కుల సంఘాల భవన నిర్మాణ పనులకు బాల్కొండ ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, జెడ్పీటీసీ దాసరి లావణ్య-వెంకటేష్, ఎంపిడిఓ సంతోష్ కుమార్,మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి,వైస్ ఎంపిపి శ్రీకాంత్ యాదవ్,సర్పంచి చాట్లపల్లి వనజ-గోవర్ధన్ గౌడ్,ఎంపీటీసీ సభ్యులు సనుగుల కవిత-శ్యామ్ సుందర్,నాయకులు అధికారులతో కలిసి మంగళవారం భూమి పూజ చేసివారు మాట్లాడారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరువ తీసుకొని చిట్టాపుర్ గ్రామ యాదవ సంఘం నూతన భవన నిర్మాణం కోసం రూ5లక్షలు,ఒడ్డెర సంఘం భవన నిర్మాణం కోసం రూ5 లక్షలు,విశ్వ బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణం రూ4 లక్షలు మంజూరు చేయడంతో ఈరోజు భూమి పూజ చేయడం జరిగిందని వారు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి కేసిఆర్ గారి సారధ్యంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి కృషితో అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి కార్యమాలు జరుగుతున్నాయని,చిట్టాపూర్ గ్రామానికి ఇప్పటి వరకు ఎన్నో అభివృద్ధి పనులు జరుగాయని,చిట్టాపూర్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి ప్రశాంత్ రెడ్డి గారికి రుణపడి ఉంటామని, చిట్టాపూర్ గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ అలీ,నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్,రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ నాగులపల్లీ రాజేశ్వర్, ఉపసర్పంచి న్యావనంధి రాజేందర్,గ్రామ శాఖ అధ్యక్షులు న్యావనంది సాయన్న,మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు షేక్ వాహబ్,ఎంపిటిసి సభ్యులు కన్న పోశెట్టి,అనుగుల రాంరాజ్ గౌడ్,సొసైటీ డైరెక్టర్ చిన్నోల్ల దమ్మన్న,రైతు బందు గ్రామ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ ఇష్తకరొద్దిన్,వార్డు సభ్యులు న్యావానంది నరేష్,నాయకులు దుధాటి సూర్య ప్రకాష్, రాజేందర్,సుదీర్ రాజేశ్వర్,పంచాయతీ రాజ్ అధికారులు,మహేందర్ రెడ్డి షరీఫ్,రవి,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వరి నారుమడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

**బాల్కొండ, ప్రభాతవార్త**

బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో వరి నారుమడులను పరిశీలించి తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి తెలిపారు. సాయంత్రం వేళలో నారుమడిలో నీరు తీసివేసి పగటిపూట వెచ్చటి నీరు పెడుతూ ఉండాలి. .రోజు సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలు అమర్చి దానిమీద సన్నటి ప్లాస్టిక్ షీట్ లేదా కల్లాల పట్టాలు తో నారుమడి మీద కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలి. .జింకు లోపం వలన ఆకులపై తుప్పుమచ్చలు ఏర్పడతాయి కావున జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. .నారు ఆరోగ్యంగా పెరగడానికి మరియు వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియా కి రెండు గ్రాముల కార్బన్డిజం మాంకోజెబ్ మిశ్రమం మందును కలిపి పిచికారి చేయాలి కాండం తొలుచు పురుగు నుండి కాపాడుకోవడానికి కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలి. చలి తీవ్రత ఎక్కువ ఉండి మంచుతో కూడిన వాతావరణం ఉన్నచో అగ్గి తెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా ట్రైక్లోజల్ 0.6గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణం, రైతుబంధు గ్రామ కో ఆర్డి నేటర్ రాజలింగం, ఉప సర్పంచ్ శ్రీనివాస్,రైతులుతదితరులు పాల్గొన్నారు.



## వరి నాట్లు ప్రారంభం

**నస్రుల్లాబాద్ డిసెంబర్ 28 (ప్రభాతవార్త)**



నసురుల్లాబాద్ మండలం పరిధి గ్రామాలలో బోరు నీటి సౌకర్యం ఉన్న రైతులు నాట్లు ప్రారంభించారు. వరి సీజన్ మొదలైంది. వరి నాట్లు మంగళ వారం మండలంలో జోరు నాట్లు మొదలైనవి వరి నాట్లు వేసినందుకు ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణకు వచ్చి ఉపాధి పొందుతున్నారు .బీహార్ బెంగాల్ నుండి వలస వచ్చిన కూలీలతో ఒక ఎకరానికి 4000 నుండి 5000 వరకు ఎకరానికి నాట్లు వేస్తారని రైతులు తెలిపారు .

## జీజీహెచ్‌లో మాక్ డ్రిల్

**ప్రభాతవార్త - నిజామాబాద్**




కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మోక్ డ్రిల్ నిర్వహించినట్లు జీజీఎచ్ సూపరింటెండెంట్ ప్రతిమా రాజ్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మరో మారు కరోనా మహమ్మారి ప్రబలుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ప్రభుత్వాసుపత్రి నిజామాబాద్ లో సైతం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిమా రాజ్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఆక్సిజన్ ప్లాంట్ పనితీరు, వార్డులలోని ఆక్సిజన్ నిల్వలు ఎంత మేర ఉన్నాయని పరిశీలించినట్లు తెలిపారు. కోవిడ్ చికిత్సకు సంబంధించిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు.

## చిన్నాపూర్ అర్బన్ పార్కును సందర్శించిన కలెక్టర్



**ప్రభాతవార్త - మాక్లూర్**

నిజామాబాద్ నగర శివారులోని చిన్నాపూర్ వద్ద గల అర్బన్ పార్క్ ను కలెక్టర్ సి.నారాయణరెడ్డి మంగళవారం సందర్శించారు. తుది దశకు చేరిన వివిధ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఓపెన్ జిమ్ లు, ప్లే జోన్ ఏరియా, కల్వర్టుల నిర్మాణాలు, పర్కులేషన్ ట్యాంకులు, వాచ్ టవర్, రోడ్డు నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించి ఫారెస్ట్ అధికారులకు పలు సూచనలు చేశారు. చిల్డ్రన్స్ పార్క్ పనులను యుద్ధ ప్రాతిపదికన జరిపించాలని, తుదిదశలో మిగిలిఉన్న పనులను కూడా సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్కు ప్రధాన మార్గంతో పాటు మెయిన్ రోడ్డు మీదుగా రాకపోకలు సాగించే వారికి అర్బన్ పార్కు ఆకర్షించేలా అందంగా తీర్చిదిద్దాలని, అందమైన పూల మొక్కలు, ఆకట్టుకునే పెయింటింగ్స్ వేయించాలన్నారు. ప్రవేశ ద్వారం నుండి నలువైపులకి వెళ్లే మార్గాలను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు. అందమైన పూల మొక్కలతో పాటు అన్ని రకాల మొక్కలను పెంచాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల నాణ్యతలోనూ రాజీ పడకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో ఉండే మొక్కలన్నీ అర్బన్ పార్క్ లో ను కనిపించాలన్నారు. అర్బన్ పార్కుకు వచ్చే సందర్శకుల సౌకర్యార్థం అవసరమైన సదుపాయాలన్నీ నెలకొల్పాలని సూచించారు. కలెక్టర్ వెంట డీపీఓ జయసుధ, ఎఫ్ డీ ఓ భవాని శంకర్, ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.



# మౌనికది మా పోచారమే

## సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి



**బాన్సువాడ డిసెంబర్ 27 ప్రభాతవార్త**

మౌనిక స్వగ్రామం మా పోచారం గ్రామమే అని తెలంగాణ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం స్పష్టం చేశారు. రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి ని అసెంబ్లీ లోని స్పీకర్ ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసిన గుడ్ గవర్నెన్స్ డే ( డిసెంబర్ 25) సందర్భంగా భారతదేశ పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో జరిగిన యూత్ పార్లమెంట్ సమావేశంలో ప్రసంగించిన కేతావత్ మౌనిక. మౌనిక స్వగ్రామం కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం. కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్పీకర్ పోచారంని కలిసిన మౌనిక. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ.. తెలంగాణ పేరు, ప్రతిష్టలను ఢిల్లీ లో చాటి చెప్పిన మౌనికకు శుభాకాంక్షలు.. మౌనిక స్వగ్రామం మా పోచారం గ్రామమే.....ఒక గిరిజన అమ్మాయి చిన్న గ్రామం నుండి పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో ప్రసంగించే స్థాయికి ఎదగడం గొప్ప విషయం. ఈ ప్రసంగం కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ఏడుగురు వక్తలు ఎంపికైతే అందులో తెలంగాణ రాష్ట్రం నుండి మౌనిక ఒక్కరే ఎంపికైంది. వాజ్ పేయి వివాదారహితమైన వ్యక్తి, నిస్వాంర్థపరుడు, ఆదర్శ రాజకీయ నాయకుడు, అలాంటి గొప్ప వ్యక్తి గురించి మౌనిక మాట్లాడింది. మంచి భాషతో, పరిజ్ఞానంతో మాట్లాడి అందరినీ ఆకట్టుకుంది. మౌనిక భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నాను. మౌనిక విద్యాభ్యాసం ఖర్చుతో పాటుగా తన సివిల్స్ శిక్షణ కు అయ్యే ఖర్చు నేను వ్యక్తిగతంగా భరిస్తాను. తెలంగాణ అసెంబ్లీ సందర్శనకు విచ్చేసిన పంజాబ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ సర్దార్ కుల్తార్ సింగ్ సంధ్వాన్ కి , తెలంగాణ శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి కి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులకు మౌనిక ను పరిచయం చేసిన స్పీకర్ పోచారం. ఈసందర్భంగా మౌనిక ను సత్కరించి, మేమెంటో అందజేసిన స్పీకర్ పోచారం ప్రముఖులు.

# విచారణ పూర్తయ్యేదెన్నడో..?

- లేని బిల్లులు ఎక్కడ నుండి వచ్చాయి
- రికార్డులలో లేని సమావేశాలు ఎలా జరిగాయి
- డిఎల్‌పిఓ విచారణ ఆగమాగమా
- విషయాలను కలెక్టర్ తేల్చేదియెన్నడు

**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 27**



కామారెడ్డి జిల్లాలోని బిబిపేట్ మండల కేంద్రం మేజర్ గ్రామపంచాయతీలో సుమారు 3 కోట్ల వరకు నిధులలో అవకాతవకలు జరిగినట్లు డిఎల్‌పిఓ తన విచారణలో తేల్చారు. గ్రామపంచాయతీ పాలకవర్గం లేకుండా తీర్మానాలు చేశారని, వివిధ వస్తువులు కొనుగోలు చేసిన దానికి బిల్లులు లేవని, బిల్లులున్న కొన్నిటిపై ఏఈ సంతకాలు లేవని తదితర కారణాలతో సుమారు మూడు కోట్ల వరకు నిధుల అవకతవకలు జరిగినట్లు భావించవచ్చు అని డీఎల్పీవో తన విచారణలో పేర్కొని అట్టి ఫైలును జిల్లా అధికారికి తన నివేదికను అందించారు. జిల్లా అధికారి కార్యాలయం నుండి సదరు గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శికి పది రోజుల్లోగా ఈ ఖర్చులపై వివరణ ఇవ్వాలని నోటీసులు అందగా వారు మాత్రం తూతూ మంత్రంగానే సమాధానమిచ్చినట్లు బిబిపేట సర్పంచి తేలు లక్ష్మీ విలేకరుల సమావేశంలో చెప్పిన దానినిబట్టి తెలుస్తోంది. బిబిపేట్ గ్రామ పంచాయితీ సర్పంచ్ తేలు లక్ష్మీ సత్యనారాయణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమది మేజర్ గ్రామపంచాయతీ అని, వార్డు సభ్యులకు తెలియకుండా ఎలాంటి తీర్మానాలు జరగవని, అన్నిటికీ తమ వద్ద లెక్కలు ఉన్నాయని చెప్పారు. ఇప్పటివరకు ఆ విచారణ కొనసాగుతూనే ఉంది. అన్ని లెక్కలు బిల్లుల ఇచ్చి ఉన్నట్లయితే సంబంధిత డిఎల్పిఓ తన విచారణలో లేవని ఎలా పేర్కొన్నారనీ గ్రామ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సమావేశాలు జరిపినట్లు రికార్డులలో లేవని ఆయన తెలుపగా, వార్డు సభ్యులకు తెలుపనిది తీర్మానాలు చేయమని చెప్పడం ఏమిటో అందులో మర్మం ఏమిటో ఎవరు చెప్పలేకపోతున్నారు.

**ఫైల్ కలెక్టర్ వద్ద ఉంది : డిపిఓ**

బిబిపేట్ గ్రామపంచాయతీపై వచ్చిన ఆరోపణలపై డిపిఓ ను వివరణ కోరగా తమ విచారణ పూర్తయిందని తదుపరి విచారణ జిల్లా కలెక్టర్ చేయవలసి ఉందని ఆ ఫైలు ప్రస్తుతం జిల్లా కలెక్టర్ వద్ద ఉందని సమాధానం ఇచ్చారు.

## బుడిమిలో ఎంపీపీ సుడిగాలి పర్యటన



**బాన్సువాడ డిసెంబర్ 27 ప్రభాతవార్త**

బుడిమి గ్రామంలో మంగళవారం ఎంపీపీ సుడిగాలి పర్యటన. బాన్సువాడ మండలం పరిధిలోని బుడిమి గ్రామం పరిధిలోని అంగన్వాడీ కేంద్రం, ఉన్నత పాఠశాల లను బాన్సువాడ ఎంపిపి శ్రీమతి దొడ్ల నీరజా వెంకట్ రామ్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న చిన్నారులు బాలింతలు, విద్యార్థిని విద్యార్థులతో ఎంపిపి ముచ్చటించారు. మధ్యాహ్నం భోజనం రుచికరంగా ఉంటున్నయా, సమయాని భోజనం అందిస్తున్నార, గ్రుడ్డ, పాలు చిన్నారులకు బాలింతలకు అందిస్తున్నార అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాటశాల తరగతి గదులు, వంట గది, పాటశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అంగన్వాడీ కేంద్రం సిబ్బంది కి పాటశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ యువజన సంఘం మండల అధ్యక్షునిగా ప్రవీణ్ గౌడ్

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



తెలంగాణ గౌడ యువజన సంఘ మోకు దెబ్బ మండల అధ్యక్షునిగా మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన మీసాల ప్రవీణ్ గౌడ్ ను నియమించినట్లు గౌడ సంఘ జిల్లా యువజన మోకు దెబ్బ అధ్యక్షుడు బాలగోని బాబా గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గౌడ యువజన మండల అధ్యక్షునిగా నియమించి నందుకు జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రైతు ధర్నాలో బోధన్ బీజేపీ నాయకులు

**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**




నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతు ధర్నాలో బోధన్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీ నర్సయ్య అధ్యక్షతన రైతు రుణమాఫీ, ధరణి లోటు పాట్లను సవరించాలనే డిమాండ్ తో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బోధన్ నుండి నియోజకవర్గ నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, కార్యదర్శి వాసు, కృష్ణ, గుంత గంగాధర్, గంగుల కమలాకర్, శ్రీకాంత్, సందీప్, మోహన్, హన్మండ్లుచారి, హరి, భూమయ్య, కార్యకర్తలు తరలివెళ్లి ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నిరుపేదలకు వంట సామగ్రి, బ్లాంకెట్లు అందజేత



**బీబీపేట్, ప్రభాతవార్త: డిసెంబర్ 27,**

బీబీపేట్ మండలం కేంద్రంలో మంగళవారం రోజున ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎవరులేని నలుగురు నిరుపేదలకు వంట సామాను, బ్లాంకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా నిరుపేదలకు తమ వంతు సహాయ సహాయకారాలు అందిస్తు అండగా నిలుస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు నిరంతరం కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొంది,పలు సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం పంచుకోవాలన్నారు. ముఖ్యంగా యువత రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మండల చైర్మన్ బాశెట్టి నాగేశ్వర్,సర్పంచ్ తేలు లక్ష్మీ సత్యనారయణ,ఎంపీటీసీలు దుంప పల్లవి భూమేష్, కొరివి నీరజ నర్సింలు,మండల రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ పిడుగు స్వామి,మాజీ ఎంపిటిసి పంపరి శివరాజం,మండల రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు డాక్టర్ రమేశ్ రాజు, వెంకట్రాంరెడ్డి, సాయి, వీరు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకుని పుట్టినరోజు సందర్భంగా పండ్ల పంపిణీ



**బిచ్కుంద ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ యువ నాయకులు సౌదాగర్ అరవింద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో కాంగ్రెస్ నాయకులు రోగులకు పండ్ల పంపిణీ చేసి అనంతరం బిచ్కుంద లో అరవింద్ జన్మదిన కేక్ కట్టింగ్ చేసి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమం లో బిచ్కుంద మండల కాంగ్రెస్ అధ్యక్షులు దర్పల్ గంగాధర్, జుక్కల్ నియోజక వర్గం యూత్ ఉప అధ్యక్షులు గంగాసాగర్, జుక్కల్ నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రెటరీ జాదవ్ సుచిత్ కుమార్, మున్నీరు, షకీబ్, కదిర్, అన్వర్ అలీ, మజిత్, పుల్లెన్ వెంకటేష్, కె విట్టల్ రావు, చైతన్, మొగులజి, మున్నవార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మంత్ రావు దేశాయ్, టీ రవి పటేల్, సాయ గౌడ్, బి ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు నూతన రూపురేఖలు

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ఒక కోటి 25 లక్షల రూపాయల నిధులు కేటాయించడంతో పురాతన శిథిలావస్థకు చేరిన భవనాన్ని సర్పంచ్ తునికి వేణు దగ్గరుండి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జెసిబి సహాయంతో నీలమట్టం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తునికి వేణు మాట్లాడుతూ నేటి పరిస్థితులకు అనుగుణంగా పాఠశాలను అత్యాధునిక వసతులతో నిర్మించనున్నట్లు, ఈ సందర్భంగా పాఠశాల భవనానికి నిధులు కేటాయించిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజల వద్దకు ఆర్టీసీ

**సిరికొండ,ప్రభాతవార్త**



ప్రజల వద్దకి ఆర్టీసీ సిబ్బంది, సమస్యలను సత్వరమే పరిష్కరించబడతాయని రీజినల్ మేనేజర్ ఉషా అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికులకు ప్రజల వద్దకే ఆర్టీసీ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆమే మాట్లాడుతూ... ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్టిసి అభివృద్ధిలో ఉందని, ఇదంతా రూరల్ ఎమ్మెల్యే, టిఎస్ఆర్టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ వల్లనే సాధ్యమైందని అన్నారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రయాణ ప్రాంగణాలకు ప్రహరీ గోడలు మంజూరు అయ్యాయని, త్వరలో నిర్మాణ కార్యక్రమాలు చేపడతారని ఆమె తెలిపారు. అదేవిధంగా బస్సులు సమయపాలన పాటించాలని, లేనిపక్షంలో ప్రయాణికులు ఫిర్యాదు చేయవచ్చని ఆమె తెలిపారు. త్వరలో ప్రయాణ ప్రాంగణంలో స్వీపర్ ను నియమిస్తామని చె ప్పారు. ఈ కార్యక్రమంలో డిపో 1 మేనేజర్ ఆనంద్ ,ప్రయాణ ప్రాంగణం కంట్రోలర్ గాండ్ల గంగాధర్ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జంబోరి కలర్ పార్టీ విద్యార్థులకు అభినందన

**సిరికొండ, ప్రభాతవార్త**



జనవరి 4 నుండి 10వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని పాలీ జిల్లాలో జరిగే 18వ స్కౌట్ మరియు గైడ్స్ జాతీయ జంబోరీలో తెలంగాణ రాష్ట్రం తరఫున కలర్ పార్టీ ప్రదర్శనకు మండల కేంద్రంలోని సత్యశోదక్ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థుల బృందం ఎంపికైనట్లు సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్య మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులోని జీడిమెట్ల స్కౌట్స్ మరియు గైడ్స్ రాష్ట్ర శిక్షణ కేంద్రంలో ఈనెల 21 నుండి 25 వరకు జరిగిన జాతీయ జంబోరి సంసిద్ధ శిబిరంలో అత్యంత ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఆర్ సంజన, టి సింధు ,ఎం వైష్ణవి, పి యశ్వంత్, హుజ బిన్ సలాం తెలంగాణ రాష్ట్రం తరఫున కలర్ పార్టీ నైపుణ్యతను ప్రదర్శించనున్నారని, వీరితో పాటు ఆర్ రచన, బి నవీన్ లు మార్చ్ ఫాస్ట్, నృత్యంలో రాష్ట్రం తరఫున పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్రం తరఫున కలర్ పార్టీకి ఎంపికైన విద్యార్థులను స్కౌట్స్ రాష్ట్ర కార్య నిర్వహణ మరియు శిక్షణ కమిషనర్ జి పరమేశ్వర్ అభినందించారు. జాతీయ జంబోరిలో నైపుణ్యతను ప్రదర్శించి, రాష్ట్రం యొక్క కీర్తి ప్రతిష్టలను పెంపొందించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ అధికారి లక్ష్మణ్, సాల్మన్, పాఠశాల గైడ్ కెప్టెన్ ఎస్ వనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెడికవర్ ఆసుపత్రిలో అరుదైన బ్రెయిన్ సర్జరీ

**ప్రభాతవార్త – నిజామాబాద్ కలెక్టరేట్**




నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ ద్వారా అరుదైన మెదడు సర్జరీ చేసినట్టు మెడికవర్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ నరాల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకృష్ణాదిత్య పేషెంట్‌తో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యూరో సర్జన్ మాట్లాడుతూ అబ్బాపూర్ గ్రామం నవీపేట్ మండలంకి చెందిన మట్టు చిన్న పెద్దన్న అనే 52 సం వయసు గల వ్యక్తి గత కొన్ని నెలలుగా తలనొప్పి ఎడమ కాలు, ఎడమచేతు లాగడంతో పాటు శరీరంలో ఎడమవైపు బాగంలో తిమ్మిర్లు, బలహీనతతో నిజామాబాద్ నగరంలోని పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్న నయం కాకపోవడంతో మెడికవర్ హాస్పిటల్ కు వచ్చి సంప్రదించడం జరిగిందని తెలిపారు. స్కానింగ్,పలు పరీక్షలు చేయగా పేషెంట్ తలలో 40ఎంఎల్ సైజ్‌లో కణితి (గడ్డ )గా గుర్తించడం జరిగిందన్నారు. సరైన సమయం లో ఆసుపత్రి కి రావడం వల్ల తలలో వున్న కణితి గుర్తించడం వల్ల పక్షవాతం,ఫిట్స్ స్టేజి లో ఉండటం మరియు క్యాన్సర్ బారినపడే అవకాశం కూడా వుందని విషయాన్ని రోగి బంధువులకు తెలియపరిచగా రోగి కుటుంబ సభ్యులు నాలుగు లక్షలు చెల్లించలేమని, హైదరాబాద్ కి వెళ్ళలేమని ఆర్థిక పరిస్థితి వివరించగా వెంటనే ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచితంగా శస్త్ర చికిత్స చేసి పేషెంట్‌ను తిరిగి కోలుకునేలాచేసి ప్రాణం కాపాడటం జరిగిందని పేర్కొన్నారు. పేషెంట్ చిన్న పెద్దన్న మాట్లాడుతూ తప్పనిసరి పరిస్థితుల్లో మరో ఆసుపత్రి నుండి మెడి కవర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన తమకు లక్షల ఖర్చుతో కూడిన వైద్యాన్ని ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచితంగా అందించడంతో నేను పూర్తిగా కోలుకున్నాను అని తెల్పుతూ డాక్టర్ శ్రీ కృష్ణాదిత్యకు ఆస్పత్రి వైద్య బృందానికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమా వేశంలో ఆస్పత్రి మత్తు వైద్య నిపుణులు డాక్టర్ వను, డాక్టర్ సందీప్, డాక్టర్ సరస్వతి, మేనేజ్మెంట్ శ్రీనివాస్ శర్మ, లహరీ పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీకి ముగ్గురు క్రీడాకారులు ఎంపిక

**గాంధారి, ప్రభాతవార్త**








సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలకు గాంధారి మండ లంలోని వివిధ గ్రామాలకు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపిక అయినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు, లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంత్సరం చదువుతున్న భానుకిరణ్ గౌడ్, కామారెడ్డిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయా సంవత్సరం చదువుతున్న అరవింద్, చెన్నైలోనీ ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీలో జరుగుతున్నా పోటీల్లో పాల్గొంటున్నారు. శ్రీ సాందీపని డిగ్రీ కళాశాలకు చెందిన కీర్తన కేరళ రాష్ట్రములోని కొట్టా యం యూనివర్సిటీలో జరుగుతున్నా వాలీబాల్ పోటీలలో పాల్గొం టుంది. వీరిలో భానుకిరణ్, కీర్తన బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ లో శిక్షణ పొందుతున్నారు. ఎంపిక అయిన క్రీడాకారులకు, భామన్ పౌండేషన్ స్థానికులు ప్రశంసించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతో మంది క్రీడాకారులకు ఉచిత శిక్షణ కల్పిస్తూ మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, వరకు తీసుకువెళ్లడం గొప్ప విష యం అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి సేవాస్ఫూర్తితో ముం దుకు నడుస్తున్న భామన్ స్పోర్ట్స్ అకాడమీని గాంధారి మండల ప్రజలందరూ అభినందిస్తున్నారు.

## బోధన్‌లో వైభవంగా మండల పూజా మహోత్సవం

**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**



పట్టణంలోని శ్రీ ఏకచక్రపుర అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళ వారం అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మాహా పడిపూజ మహో త్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు జగ్జీవన్, సంతోష్ మహారాజ్‌ల వేద మంత్రోచ్చారణల నడుమ మండల పూజ ప్రారంభించారు. ఉదయం సుప్రభాత సేవతో మొదలై అభిషేకం, సహస్ర నామాలు, గణపతి పూజ, పుణ్యాహావచనం, పూర్ణాహుతి, మహా హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. గురుస్వాములు కర్నె శ్రీనివాస్, చల్లా శ్రీనివాసరావు, కుర్రి కృష్ణారెడ్డి, కుంచాల శ్రీను, చిరుమామిళ్ల సుధాకర్, పెద్దపూడి నాగభూషణం, జంగిటి కనకరాజుల శబరిమల యాత్ర 18వసం. శబరిమల యాత్రను పురస్కరించుకొని స్వాములకు ఋషి తుల్య పూజ, అవబృత స్నానం, దండ ప్రధానోత్సవం చేశారు. అనంతరం మధ్యాహ్నం బిజెపి నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డితో పాటు మరో ఏడుగురు దాతలు అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమాన్ని అయ్యప్ప సేవా ట్రస్టి శివన్నారాయణ, కార్యదర్శి చక్రవర్తి, కోశాధికారి కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్, గురు స్వాముల పర్యవేక్షణలో జరిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్ రావు దంపతులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు విజయ్ కుమార్ గౌడ్, సూర బత్తిని శ్రీనివాస్ రావు, నాగభూషణం, గోవింద్ రెడ్డి, సత్యం, శంకు, పోశెట్టి, ముక్కు బ్రహ్మయ్య, కేతన్, అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు.

# భారత సైనికుడికి ఘనస్వాగతం పలకిన గ్రామస్తులు

**ప్రభాతవార్త కోటగిరి, పోతంగల్**

భారత సైనికుడుగా బార్డర్ సెక్యూరిటీ పోర్స్ ఆఫ్ ఇండియా హెడ్ కానిస్టేబుల్ గంగయ్యప్ప పదవీ విరమణ పొంది తొలిసారి స్వగ్రామనికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు పోతంగాల్ మండల్ చెక్ పోస్ట్ నుండి హంగర్గా వరకు బైక్ ర్యాలీ తో ఘనస్వగతం పలికారు. పదవీ విరమణ మహెూత్సవ కర్యక్రమం నిర్వ హించరు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా ఉజ్జయిని మహంకాళి ఆనంద్ సరస్వతి మహారాజ్ పాల్గొన్నారు. గంగయ్యప్పాకు ఘనంగా పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో మనమంతా ధైర్యంగా, స్వేచ్ఛగా జీవించగలగుతున్నామంటే. అది భారత సైన్యం దయవల్లే అనీ తమ ప్రాణాలను ఫణంగా పెట్టి మనలను కంటికి రెప్పలా కాపాడుతోన్న సైనికులు వారి ధైర్య సాహసాల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అనీ ముఖ్యంగా మంచు కొండల్లో, ఎముకలు గడ్డ కట్టే చలిలో, ఎండనక వాన అనక ఏడారుల్లో, లోయల్లో నిద్రాహారాలు మానుకుని మనకు భద్రత కల్పిస్తున్న మన భారత సైనికులు గురించి తెలుసుకుంటే గర్వంగా సెల్యూట్ చేయకుండా ఉండలేము అని భారత సైనికులు వారు ఎంచుకున్న వృత్తినే దైవంగా భావించి భారత



సైనికుడు జంగం గంగాయప్ప ఇంకా ఉన్నతమైన స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జంగం గంగాయప్ప,సంజీవ్ ఎక్స్ ఆర్మీ,జవాన్లు శంకర్ సుధా జిలాని, విశ్వంభ నాగరాజ్ ఎంఎస్ రావు నాగనాథ్, నవీన్ ,హైమద్ భాష, పంజా గోవింద్, గ్రామస్తులు యూత్ సభ్యులు వివేకానంద యూత్ సభ్యులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తా

## రైతులకు హామి ఇచ్చిన మాజీ మంత్రి, మాజీ మండలి ప్రతిపక్ష నాయకుడు మహమ్మద్ అలీ షబ్బీర్





**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 27**

కామారెడ్డి పట్టణంలోని అడ్లూరు లో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాస్టర్ ప్లాన్ గ్రీన్ జోన్ ఇండస్ట్రియల్ జోన్ లో భూములు పోతున్న రైతుల నిరసన దీక్ష లో అడ్లూర్ గ్రామం లో పాలుగొని వారికి మద్దతు ప్రకటించారు. రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానాని రైతులతోనే ఉంటానని మాజీ మంత్రి, మాజీ మండలి ప్రతిపక్ష నాయకుడు మహమ్మద్ అలీ షబ్బీర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ లో ఇండస్ట్రియల్ జోన్ గ్రీన్ జోన్ కామారెడ్డి పట్టణానికి 20 కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వ అసైన్ భూములలోకి మార్చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్లోని ఉన్న ఇండస్ట్రియల్ జోన్ ను ఔటర్ రింగ్ రోడ్డు అవతలికి మారుస్తున్నారు. దానిని మార్చగా లేనిది కామారెడ్డి పట్టణంలో ఇండస్ట్రియల్ జోన్ ఎలా తీసుకువస్తారు, దీనిని ఎందుకు మార్చారు అన్నారు. మాస్టర్ ప్లాన్ మార్చుకుంటే రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటుచేసి పార్టీలకతీతంగా ఉద్యమం ఉదృతం చేస్తాం అన్నారు. రైతులకు పూర్తిగా నష్టం కలిగించే కామారెడ్డి కొత్త మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ తరఫునుండి గత నెల రోజుల ముందే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేసి డిమాండ్ చేసామన్నారు. పిసిసి అధ్యక్షుడు అయిన రేవంత్ రెడ్డిని ఇక్కడికి తీసుకువచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం అన్నారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేయకపోతే రైతులతో ప్రగతి బవన్ అయినా ముట్టడిద్దాం అని పేర్కొన్నారు. రైతు ఉద్యమాన్ని ఒక ఉద్యమంలా చూడాలని పొలిటికల్ మైలేజ్ గా వాడుకోవద్దని వారికి అన్యాయం చేసి వారిని బలి చేయొద్దు అన్నారు. నాపై వస్తున్న ఆరోపణలకు సమాధానం ఇచ్చాను, మాతో కలిసి రానీ అధికార పార్టీ నాయకులను, ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరినైనా సరే ఎక్కడికి అక్కడ ముట్టడిద్దాం అని అన్నారు. ఈ ఉద్యమంలో తాను ముందుండి నడిపిస్తానని నా పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ సందర్భంగా రైతు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ వల్ల కామారెడ్డి మున్సిపల్ విలీన గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, గతంలో మామ్మల్ని అడగకుండానే గ్రామాలను మున్సిపల్ లో కలపడం వల్ల టాక్సులు, అన్ని రకాల బిల్లులు పెరిగాయన్నారు. మళ్ళీ ఇప్పుడు మా ప్రమేయం లేకుండా మా భూములను ఇండస్ట్రియల్ జోన్ గ్రీన్ జోన్ లో కలిపి మమ్ములను నట్టేట ముంచుతు న్నారని వాపోయారు . మాస్టర్ ప్లాన్ వల్ల దేవునిపల్లి, లింగాపుర్, టెక్రియాల్ గ్రామాల రైతులు తీవ్రంగా నష్టోతున్నారని అలాంటి వారిని ఆదుకునే బాధ్యత ప్రతి ఒక్క రాజకీయ నాయకుడి పై ఉందన్నారు. టెక్రియాల్ లో ఉన్న పరిశ్రమను తీసేసి అధికార పార్టీ నాయకులు వెంచర్ వేసి, పట్టణం లోని ఇండస్ట్రియల్ జోన్ తీసేసి పచ్చని పంట భూములను ఇండస్ట్రియల్ జోన్ గా మార్చడం వల్ల వడ్లూర్, అడ్లూర్ ఎల్లారెడ్డి, ఇల్చిపూర్ గ్రామాల రైతులు, ఇలా ఆయా గ్రామాల రైతులు వారి నష్టాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు. గూడెం శ్రీనివాస్ రెడ్డి. పండ్ల రాజు .భీమ్ రెడ్డి. గణేష్ నాయక్. అనంత రెడ్డి. లింగారెడ్డి. గుడుగుల శ్రీనివాస్. ఐరని సందీప్. పాత శివ కృష్ణమూర్తి. అన్నారం లక్ష్మారెడ్డి. శ్రీనివాస్ యాదవ్ .సిరాజ్. అహ్మదుల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ కేంద్రంగా జిల్లాను ప్రకటించే వరకు ఉద్యమిద్దాం

**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**

బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వారు ప్రకటించారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు బోధన్ కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని న్యాయ వాదులు చేస్తున్న నిరాహార దీక్షలు జిల్లా ప్రకటించే వరకు కొనసా గించాలని, జిల్లా సాధనకు తమ వంతు సహకారం ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షతన వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగారెడ్డి మాట్లాడుతూ బోధన్ జిల్లా అవసరాన్ని ప్రాధాన్యతను వివరించారు. జిల్లా ఏర్పాటుకు కావలసిన మౌలిక సదుపాయాలు బోధన్లో అందుబాటులో ఉన్నాయన్నారు. న్యాయవాదులు చేపడుతున్న దీక్ష నేటికి 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో కుల సంఘాల జే.ఏ.సీ.నాయకులు సుదర్శన్ గౌడ్, వెంకటి, గౌడ సేవా సమితి అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, గోసంగి సంఘం అధ్యక్షుడు గంధం రాజేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు డల్లా సురేష్, లింగాయత్ సంఘం నాయకులు రాజేశ్వర్ పటేల్, రెడ్డి కా సంఘం గుమ్ముల అశోక్ రెడ్డి, కమ్మ సంఘం ప్రధాన కార్యదర్శి డి.హరినాధ్ బాబు, విశ్రాంత ఉపా




ధ్యాయుల సంఘం ప్రతినిధులు రాజేశ్వర్, మల్లవరపు అంతయ్య, వైద్య సంఘం ప్రతినిధులు డాక్టర్ శైలేందర్, ప్రైవేట్ విద్యా సంస్థల ప్రతినిధి హనుమంతరావు, ఆప్ పార్టీ అధ్యక్షులు జనైద్ అహ్మద్, సీపీఐ పార్టీ నాయకులు షేక్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫయాజ్జోద్దీన్, ఖలీల్, ప్రమోద్, కోటగిరి మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్, రైతు నాయకుడు సోమశేఖర్ రావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి



**పిట్లం ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా పిట్లం మండలం తిమ్మానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామ సర్పంచ్ అనిత పండరి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్ కార్డుల అప్డేషన్ కొరకు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ లను ఫీల్డ్ అసిస్టెంట్ కు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వఛంద సేవా సంస్థ ప్రారంభం



**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 27**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్వచంద సేవా సంస్థలు అయిన సేవన్ హార్ట్స్ ఆర్గనైజేషన్, ఫోర్ సైట్ ఆర్గనైజేషన్ ( ఎన్జీవో) లను శ్రీ ఆర్యభట్ట గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ కే. గురువేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సేవ చేయాలనే దృక్పథంతో ఒక సంకల్పాన్ని నిర్ణయించుకుని ఎన్జీవో గా కార్యరూపం దాల్చిన సెవెన్ హార్ట్స్ ఆర్గనైజేషన్ , ఫోర్ సైట్ ఆర్గనైజేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజీర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పీజేఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ గౌడ్, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.సాయిలు, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మోహన్ నాయక్, సెవెన్ హాట్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ జీవన్ నాయక్, ఫోర్ సైట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ నరేష్ నాయక్, రాజు, మసుద్, రాహుల్, సంతోష్, వెంకటి, భరత్, పెలచ్, సుభాష్, వాలంటీర్స్ పలువురు పాల్గొన్నారు.

## నాబార్డ్ రుణ ప్రణాళిక విడుదల

**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 27**

జిల్లాలో 2023 - 2024 సంవత్సరానికి గాను రూ.5090 కోట్లతో రూపొందించిన జాతీయ వ్యవసాయ గ్రామీణ వికాస బ్యాంక్ ( నాబార్డ్) ప్రొటెన్షియల్ లింక్ డ్ క్రెడిట్ ప్లాన్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట రుణాలకు రూ.3165 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.1005 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధికి రూ.174 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నాబార్డ్ ఎజిఎం నగేష్, ఎల్ డి ఎం, చిందం రమేష్, జిల్లా పశువైద్యాధికారి భరత్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ పాల్గొన్నారు.



# ప్రజల సహకారంతోనే నేరాల అదుపు

## నేర నివేదిక విడుదల

## వివరాలు వెల్లడించిన సిపి నాగరాజు

**(నిజామాబాద్ ప్రతినిధి- ప్రభాతవార్త)**

ప్రజల సహకారం, చైతన్యంతోనే నేరాలను అదుపు చేయొచ్చని, ప్రజలంతా పోలీసు శాఖకు సహకరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కె. ఆర్ నాగరాజు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి, నేర నివేదిక విడుద ఉన్ల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2022 వ సంవత్సరంలో 985 శారీరక నేరాలు జరిగినట్టు తెలిపారు. ఇందులో హత్యలు 45 హత్యాయత్నాలు 78, నరబలులు 7, అల్లర్లు 8, కిడ్నాప్లు 90, రేప్స్ 57, మానసిక వేధింపుల కేసులు 700 పేర్కొన్నారు. అలాగే ఆస్తిపర నేరాలు 468 కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఇందులో లాభం కోసం హత్యలు 9, డెకాయిట్స్ 1, రాబరీస్ 12, చైన్ స్నాచింగ్స్ 13, ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలు 10, వాహనాల దొంగతనాలు 206, ఇతర దొంగతనాలు 128, పగలు ఇళ్ళ దొంగతనాలు 15, రాత్రి ఇళ్ళ దొంగతనాలు 74 నమోదయ్యాయని స్పష్టం చేశారు. అంతేకాకుండా రూ.6,75,54,285 ప్రాపర్టీ దొంగతనానికి గురికాగా, రూ.2,22,04,897 విలువైన సొత్తును రికవరీ చేసినట్టు తెలిపారు. ప్రాణాంతకమైన రోడ్డు ప్రమాదాలు 291 జరుగగా, 320 మంది మృతి చెందినట్లు చెప్పారు. ప్రాణాంతకం కానీ రోడ్డు ప్రమాదాలు 314 చోటు చేసుకోగా, 643 మంది క్షతగాత్రులు అయినట్టు స్పష్టం చేశారు. మహిళా వేధింపు కేసులు 550 చోటు చేసుకోగా ఇందులో వరకట్న హత్యలు 4, వరకట్న వేధింపులు 340, ఈవ్ టీజింగ్స్ 40, వేధింపులు 166 నమోదైనట్టు చెప్పారు. పొక్సో కేసులు 71 నమోదయ్యాయన్నారు. ప్రత్యేక మరియు స్థానిక చట్టాల కింద 485 కేసులు నమోదు చేసినట్టు వివరించారు. ఈ చాలన్ కింద 3,88,374 కేసులు నమోదు చేసి రూ.12,30,95,500 జరిమానా వేయడం జరిగిందన్నారు. డ్రంకెన్ డ్రైవ్ కింద 11,684 కేసులు నమోదు చేసి రూ.1,50,80,650 జరిమానా వేశామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు కింద 18 మందిని జైలుకు పంపించడం జరిగిందన్నారు. గేమింగ్ చట్టం కింద 1939 మందిని అరెస్టు చేసి రూ.56,55,477 సీజ్ చేయడం జరిగిందన్నారు. మట్కా చట్టం కింద 80 కేసులు నమోదు చేసి రూ.4,92,646 జప్తు చేశామన్నారు. గుట్కా కేసులు 38 నమోదు చేసి రూ.87,99,138 విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయి కేసులు 19 నమోదు చేసి 272.761 గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా కేసులు 60 నమోదయ్యాయన్నారు. లోక్ అదాలత్ ద్వారా 19110 కేసుల పరిష్కారం జరిగిందన్నారు. నేరారోపణలు రుజువైన కేసుల్లో ఆరుగురికి జీవిత ఖైదు, ఇద్దరికీ 20ఏళ్ల, ఎనిమిది మందికి 10ఏళ్లు, ఒకరికి ఏడేళ్లు, ఒకరికి ఆరు ఏళ్లు, ఆరుగురికి ఐదేళ్లు, ఒకరికి నాలుగేళ్లు, ఐదుగురికి మూడేళ్లు, నలుగురికి రెండేళ్లు, 24 మందికి ఒక సంవత్సరం, 46 మందికి సంవత్సరం లోపు జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. ఒకరికి జరిమానా వేయడం జరిగిందని తెలిపారు. మొత్తంగా 105 మందికి శిక్షలు పడ్డాయని వివరించారు. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద 114 కేసులు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. మిస్సింగ్ కేసులు 684 చేయగా 547 కేసులు ఛేదించడం జరిగిందని, మరో 137కేసులు దర్యాప్తులో ఉన్నాయన్నారు. బాలల అదృశ్య కేసులో 56 నమోదు చేయగా, మరో 4 కేసులు దర్యాప్తులో ఉన్నాయని చెప్పారు. ఆత్మహత్య కేసులు 292 నామోదయాయాన్ని తెలిపారు. ఈ పిటి కేసులు 26,719 నమోదు చేసినట్టు చెప్పారు. మూఢనమ్మకాలను పారదోలెందుకు, ప్రజా చైతన్యానికి, సైబర్ నేరాల కట్టడికి 135 కళా బృందాల జాతర కార్యక్రమాలు నిర్వహించామన్నారు. 12 కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ చేపట్టినట్టు వివరించారు. 38 మంది వీధి బాలలను గుర్తించి, వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. డయల్ హండ్రెడ్ ప్రోగ్రాం కింద 53,376 కాల్స్ రిసీవ్ చేసుకోవడం జరిగిందన్నారు. 1,665 సీసీటీవీలను బిగించడం జరిగిందన్నారు. మొత్తంగా జిల్లాలో 8,153 సీసీటీవీలో బిగించామని స్పష్టం చేశారు. ఇద్దరిపై పిడి చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. షీ టీం ల ద్వారా 86 చైతన్య కార్యక్రమాలు చేశామన్నారు. 67 సంఘటనలు జరిగాయని 92మందిని అరెస్టు చేశామని, పిటి కేసులు 27 చేశామని, ఎఫ్ ఐ ఆర్ కేసులు 5 నమోదయ్యాయని, 35మంది కౌన్సిలింగ్ చేయడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన శిక్షణ కలెక్టర్



**బిక్కనూరు, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని శిక్షణ కలెక్టర్ శైలేందర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులు మెరుగుపడ్డాయని, రోగుల సంఖ్య గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ ఆస్పత్రికి వస్తున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు చంద్రమౌళి, దివ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఫార్మసిస్టు వెంకటేశం, స్టాఫ్ నర్స్ చైతన్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి గణితంలో చిల్లర్గి విద్యార్థి ప్రతిభ



**పిట్లం ప్రభాతవార్త**

హైదరాబాద్ లోని హయత్ నగర్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పరీక్షలో కామారెడ్డి జిల్లా, పిట్లం మండలం చిల్లర్గి గ్రామానికి జిల్లా పరిషత్ హై స్కూల్, విద్యార్థి యు.సాయి కుమార్ రాష్ట్రస్థాయిలో తెలుగు మాధ్యమం లో మూడో స్థానం పొంది 2100 రూపాయల నగదు బహుమతిని పొందాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గణిత పారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాడ్వాయి శ్రీనివాస్. జిల్లా అధ్యక్షులు కాలవ వేణుగోపాల్. ప్రధాన కార్యదర్శి రామారావు. కోశాధికారి కె. నరేందర్. ఉపాధ్యక్షులు రామకృష్ణ. చిల్లర్గి పాఠశాల గణిత ఉపాధ్యాయుడు హులియ. తదితరులు పాల్గొన్నారు.

## డార్మెట్రీ భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన స్పీకర్

**నస్రుల్లాబాద్ డిసెంబర్ 28( ప్రభాతవార్త)**

మండలంలోనిమంగళవారం రోజున గిరిజన గురుకుల పాఠశాలలో సభాపతి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి డార్మెటరీ భవనం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి ఏడు కోట్లతో మంజూరైన భవనం .కార్యక్రమంలో వైసీపీ ప్రభాకర్ రెడ్డి జెడ్పిటిసి జున్ను బాయ్ ప్రతాప్ సింగ్ .కామారెడ్డి జిల్లా కో ఆప్షన్ నెంబర్ మజీద్ నసుల్లాబాద్ సొసైటీ చైర్మన్ గంగారం రైతు సమన్వయ అధ్యక్షులు సాయిలు యాదవ్ బి ఆర్ ఎస్ నాయకులు వంగ లక్ష్మీనారాయణ గౌడ్ మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్ వనం రాధాకృష్ణ మైసా గౌడ్ సయ్యద్ ఖలీల్ నర్సింలు గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా పుష్పోత్సవ వేడుకలు



**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

పట్టణంలోని విజయసాయి పాఠశాలలో పుష్పోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పుష్ప దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు తమ ఇళ్ల దగ్గర ఉన్న రక రకాల పువ్వులను సేకరించి వివిధ ఆకృతులతో పుష్ప గుచ్ఛములను తయారు చేశారు. విద్యార్థులు రంగు, రంగుల పూలు, ఆకులు కూడబెట్టి చేతులతో తయారు చేసిన పుష్ప గుచ్ఛములు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**బాన్సువాడ డిసెంబర్ 27 ప్రభాతవార్త**

లబ్ధిదారులకు మంగళవారం చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ నియోజకవర్గంలోని 51 మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి. వర్ని, కోటగిరి, రుద్రూరు, చందూరు, మోస్రా మండలాల పరిధిలోని లబ్ధిదారులకు వర్ని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయం, లో బాన్సువాడ మున్సిపాలిటీ, బాన్సువాడ గ్రామీణ, బీర్కూరు, నస్రుల్లాబాద్ మండలాల లబ్ధిదారులకు బాన్సువాడ పట్టణంలోని స్పీకర్ నివాసంలో అందజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గ ఇన్చార్జ్

**మాక్లూర్, ప్రభాతవార్త**

మాక్లూర్ మండలం కేంద్రంలోని బీజేపీ బూత్ ఉపాధ్యక్షులు కుందేలు రాజేశ్వర్ కుటుంబాన్ని బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. కుందేలు రాజేశ్వర్ తండ్రి మచర్ల సాయన్న ఇటీవల అనారోగ్య కారణాలతో స్వర్గసులయ్యారు. విషయం తెలుసుకున్న వినయ్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. పార్టీ ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రవి యాదవ్, మైనార్టీ మండల అధ్యక్షులు ఆరిఫ్, బూత్ అధ్యక్షులు రవి గౌడ్,యూత్ నాయకులు అనీల్, నవీన్ (తుకరామ్) కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

